# ఎమ్మెల్యే కాలేరుకు మెకానిక్స్ అసోసియేషన్ మద్దతు



ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను కలిసి మద్దతు తెలుపుతున్న అంబర్‌పేట టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ ప్రతినిధులు కాలేరు నర్సింగ్‌రావు, గౌతం తదితరులు

గోల్నాక, అక్టోబర్ 15 : సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యేగా కాలేరు వెంకటేశ్ చేపడుతున్న అంబర్‌పేట అభివృద్ధిని చూసి వచ్చే శాసన సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి తమ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు అంబర్‌పేట నియోజకవర్గం టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోని క్యాంపు కార్యాలయలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి తమ మద్దతు తెలిపారు. అంబర్ పేట నియోజకవర్గంలో రెండు వేల మంది సభ్యులతో తమ అసోసియేషన్ వాహనదారులకు సేవలందిస్తున్నామని వారు తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రచారంలో కూడా పాల్గొంటామని వారు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో అసోసియేషన్ ప్రతినిధులు కాలేరు నర్సింగ్‌రావు, గౌతం, అక్బర్, సాగర్‌రెడ్డి, జాఖీర్, ఖాజ, రాజు, అంజనేయులు, నరేశ్, నవీన్, వెంకట్‌నాయుడు, పి.శ్రీను, రవికాంత్, కృష్ణ, ఇస్మాయిల్, అశోక్ కుమార్, జగన్ గౌడ్, డి.రాజు, ముక్తార్, ఫెరోజ్, రవి, ఆంజనేయులు పాల్గొన్నారు.

# బాలాత్రిపుర సుందరిగా మైసమ్మ అమ్మవారు

అంబర్‌పేట, అక్టోబర్ 15: మహంకాళి అమ్మవారు ఆదివారం బాలాత్రిపుర సుందరిగా భక్తులకు దర్శనమిచ్చారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉదయం 4 గంటలకు అమ్మవారికి అభిషేకం, అలంకరణ, గణపతిపూజ, కలశస్థాపన, సప్తశతి పారాయణం దుర్గాహోమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో నవరాత్రి కంకణధారణ గావించారు. ఈ సందర్భంగా కుంకుమార్చన నిర్వహించారు. సాయంత్రం లలితాసహస్రనామ పారాయణనం, అమ్మవారి పల్లకిసేవ. దేవస్థాన సేవా సమితి చైర్మన్ పి.జ్ఞానేశ్వర్‌గౌడ్, వైస్ చైర్మన్ గడ్డం లక్ష్మణ్‌గౌడ్, అధ్యక్షుడు వై.శంకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున్ గౌడ్, కార్యదర్శి సీహెచ్ సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శి డి.కిశోర్, కోశాధికారి గడ్డం శ్రీధర్‌గౌడ్ తదితరులు భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. మందిరాన్ని విద్యుత్ కాంతుల మధ్య అందంగా అలంకరించారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, కార్పొరేటర్ బి. పద్మావెంకటరెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు.



కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు



బాలాత్రిపుర సుందరిగా దర్శన మిచ్చిన మైసమ్మ అమ్మవారు



బ్రాహ్మీగా శారదాంబ

**బాలాత్రిపుర సందరిదేవిగా ..**

అదే విధంగా బతుకమ్మకుంట మైసమ్మ దేవాలయంలో అమ్మవారిని బాలాత్రిపుర సందరిదేవిగా అలంకరించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా దేవస్థాన సేవా సమితి అధ్యక్షుడు కోట్ల శివ కుమార్ అన్ని ఏర్పాట్లు చేశారు.

**బ్రాహ్మీగా శారదాంబ అమ్మవారు..**

నల్లకుంటలోని శ్రీశృంగేరి శంకరమఠంలో శరన్నవ రాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు శారదాంబకు మహాభిషేకం నిర్వహించారు. ఇందులో అమ్మవారిని బ్రాహీగా అలంకరించారు. కలశ స్థాపన గావించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## రెస్టారెంట్‌పై దాడి.. వ్యక్తులపై కేసు నమోదు

కాచిగూడ,అక్టోబర్ 15: తాగిన మైకంలో బార్ అండ్ రెస్టారెంట్‌పై దాడి చేసిన ఇద్దరు వ్యక్తులపై కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. తిలక్‌నగర్‌కు చెందిన వెంకట్(24), శివసాయిగౌడ్(25)శనివారం రాత్రి గోల్నాకలోని శ్రీ సాయిదుర్గ బార్ అండ్ రెస్టారెంట్ బంద్ చేశాక వచ్చి మద్యం కావాలని గొడవ చేశారు. రెస్టారెంట్ మేనేజర్ నర్సింహ బార్‌ను మూసివేశామని చెప్పాడు. ఇరువురి మధ్య మాటా మాట పెరిగి గొడవ జరిగింది. వెంకట్, శివసాయిగౌడ్ బార్ లోపలికి తోసుకొని వచ్చి రెస్టారెంట్‌లో ఉన్న కంప్యూటర్లు, ఇతర సామాగ్రిని పగలగొట్టి, చిందర, వందరా చేశారు. మేనేజర్ ఫిర్యాదు మేరకు వెంకట్, శివసాయిగౌడ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పేకాట రాయుళ్లపై కేసు నమోదు

- **రూ.8100 నగదు, 8ఫోన్‌లు స్వాధీనం**

కాచిగూడ, అక్టోబర్ 15: నిబంధనలకు విరుద్ధంగా ఓ ఇంట్లో మూడు ముక్కలాట ఆడుతున్న 11 మంది పేకాట రాయుళ్లపై కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై పి.రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 11 మంది పేకాట రాయుళ్లు కొన్ని రోజులుగా కాచిగూడ చెప్పల్‌బజార్‌లోని ఓ ఇంట్లో మూడు ముక్కలాట అడుతున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు కాచిగూడ పోలీసులు ఇంట్లో సోదాలు చేయగా రూ. 8,100, 8 ఫోన్లు, 52 ప్లేయింగ్ కార్డులు దొరికాయి. వాటిని స్వాధీనం చేసుకొని ఆదివారం పేకాట రాయుళ్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు



గోల్నాక శ్రీ సాయి రెసిడెన్సీ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు ఆదివారం నిర్వహించారు. తీరొక్క పాటలతో బతుకమ్మ ఆడి మహిళలు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పి.స్నేహలత, ఎం.లలిత, బోగ లక్ష్మి, అన్నపూర్ణ, బి.మమత, సహస్ర, చందన, విజయలక్ష్మి, హర్షిత పాల్గొన్నారు.

**– కాచిగూడ, అక్టోబర్ 15**

# దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ



శరన్నవరాత్రి ఉత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు సుధాకర్‌రావు, సురేశ్, సూర్యప్రకాశ్‌సింగ్, మనోహర్ తదితరులు

కాచిగూడ, అక్టోబర్ 15: జై భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జై భవాని యూత్ అసోసియేషన్ ప్రతినిధులు పి.సుధాకర్‌రావు, పోతంశెట్టి సురే శ్, ఎ.సూర్యప్రకాశ్‌సింగ్, బాశెట్టి మనోహర్, గోపాల్, టి.వివేక్ ఆనంద్ తెలిపారు. ఆదివారం బర్కత్‌పురలోని అమ్మవారి మండపం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవలతో రూపొందించిన బ్రోచర్‌ను వారు ఆవిష్కరించారు. 32వ విశాల్ నవరాత్రి మహోత్సవ వేడుకల సందర్భంగా ప్రతి రోజూ ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు అన్నాదాన కార్యక్రమం, సాయంత్రం దాండియా, బతుకమ్మ వేడుకలు, తదితర సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు,

## పొరుగు రాష్ట్రాల్లో లేని పథకాలు రాష్ట్రంలో అమలు



ఖార్కానాలైన్‌లో సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తదితరులు

కాచిగూడ,అక్టోబర్ 15: పేద, మధ్యతరగతి ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సీఎం కేసీఆర్ నగరంలో ప్రతి ఇంటికీ ఉచితంగా మంచి నీళ్లను అందిస్తున్నారని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. నల్లకుంట డివిజన్‌లోని న్యూ ఇందిరానగర్ ఖార్కానాలైన్‌లో ఆదివారం సీసీ కెమెరాలను ఎమ్మెల్యే కాలేరు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పొరుగు రాష్ట్రాల్లో ప్రవేశపెట్టని పథకాలను తెలంగాణలో ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు. పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో పొరుగు రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ ఇందిరానగర్ బస్తీ అధ్యక్షుడు రవికుమార్, బోగ స్వామి, పాక స్వామి, లక్ష్మీనారాయణ, రాకేశ్, ఎ.దేవారాజ్, ఎం.నగేశ్, రాములు, ప్రేమ్‌కుమార్,అంబాదాస్, బాలనర్సయ్య, పి.రమేశ్, నర్సింగ్‌రావు, అంబాదాస్, విజయ్, ముడారి శ్రీను, వినోద్‌చారి, కనకయ్య, రిషి, అంజయ్యచారి, భాస్కర్‌గౌడ్‌తో పాటు మహిళలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాల డిపాజిట్లు గల్లంతు



అంబర్‌పేట, అక్టోబర్ 15: సీఎం కేసీఆర్ విడుదల చేసిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాల డిపాజిట్లు గల్లంతు కావడం ఖాయం. అన్నపూర్ణ పథకం కింద తెలుపు రేషన్ కార్డు కలిగిన వారికి సన్నబియ్యం అందించడం గొప్ప ఆలోచన. తెల్లరేషన్ కార్డుదారులకు సన్యబియ్యం అందిస్తామని చెప్పడం అభినందనీయం. దీన్ని పేదలంతా ఆహ్వానిస్తున్నారు.

**– మహేశ్‌ముదిరాజ్**

## ప్రజలకు భరోసా ఇచ్చే మ్యానిఫెస్టో



అంబర్‌పేట, అక్టోబర్ 15: రాష్ట్ర ప్రజలకు భరోసా ఇచ్చే మ్యానిఫెస్టోను సీఎం కేసీఆర్ ప్రకటించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం కేసీఆర్ రాష్ట్రం లో ఇచ్చిన హామీలు 10 శాతం ఉంటే పూర్తి చేసినవి 90 శాతం. మరోసారి పేద ప్రజలు, రైతులను దృష్టిలో పెట్టుకునే రూ. 400ల రాయితీపై గ్యాస్ సిలిండర్‌ను అందిస్తానని చెప్పడం మహిళలకు సంతోషం కలిగించే హామీ. దీనితో గ్యాస్ కష్టాలు తీరుతాయి. మహిళలంతా సంతోషంగా ఉంటారు.

**– పద్మజ, బాగ్అంబర్‌పేట**

## బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో పార్టీ శ్రేణుల సంబురాలు



గోల్నాక కార్యాలయం వద్ద సంబురాల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

గోల్నాక, అక్టోబర్ 15: సబ్బండ వర్గాల సంక్షేమమే ఎజెండాగా బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోను స్వాగతిస్తూ అంబర్‌పేట నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబురాలు నిర్వహించారు. ఆదివారం గోల్నాక క్యాంపు కార్యాలయం వద్ద కార్పొరేటర్లు విజయ్‌కుమార్‌గౌడ్, బి.పద్మావెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సంబురాల్లో మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే విధంగా దేశానికే బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ఆదర్శంగా నిలిచిందన్నారు. రెండో సారి ఎమ్మెల్యేగా కాలేరు వెంకటేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ సంబురాల్లో ఆయా డివిజన్ల బీఆర్ఎస్ అధ్యక్షులు సిద్దార్థముదిరాజ్, చంద్రమోహన్, మేడి ప్రసాద్, భీష్మదేవ్, కె.శ్రీనివాస్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.